పోసాని కృష్ణమురళి అరెస్ట్ అక్రమం

మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రముఖ సినీనటులు రచయిత పోసాని కృష్ణమురళిని తన నివాసంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పోసాని కృష్ణ మురళి ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారని సమాచారం అందిన వెంటనే హుటాహుటిన శ్రీనివాసులు తన అనుచరులతో కలసి -7లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

ఏన్నాళ్లీ... ఏదురుచూపులు

నామినేటెడ్ పదవులు కోసం తెలుగుతమ్ముళ్ళ నిరీక్షణ

ఊరిస్తున్న అధిష్టానం.. ఉసూరు మంటున్న క్యాడర్

జిల్లాకు ఇప్పటి వరకు నామమాత్రపు పదవులు..

జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కేనో ..

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు జిల్లాలోని తెలుగు తమ్ముళ్లకు నిరాశే మిగిలింది.నామినేటెడ్ పదవులు ఆశించిన తెలుగు తమ్ముళ్లకు.అధిష్టానం ఇప్పటికీ నిరాశే మిగిల్చింది.మాజీ ముఖ్య జిల్లా కావడం, ఆశించిన విదం గా ఉమ్మడి జిల్లాలో కూటమి ప్రభుత్వానికి అత్యధిక ఎంఎల్ఏ లు వచ్చినప్పటికీ పదవుల విషయంలో ప్రయారిటి ఇవ్వకపోవడం తో తీవ్రనిరాసలో ఉన్నారు. రాబోయే మహానాడు కార్యక్రమాలకు అంతా నామినేటెడ్ పదవులు వస్తాయన్న ఆశతో తెలుగు తమ్ముళ్లు ఎదురుచూస్తున్నారు. జిల్లా అధ్యక్ష పదవి కాలం పూర్తయితున్న సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవికి పులివెందుల ప్రాంతానికి చెందిన బి.టెక్ రవి, సీఎం సురేష్ నాయుడు, బద్వేల్ నుండి రితీష్ రెడ్డి, జమ్మలమడుగు నుండి భూపేష్ రెడ్డి ఎంపీగా పోటీ చేశానని పార్టీ నాకు తగిన గుర్తింపు ఇస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కడప నగరానికి చెందిన సీనియర్ నాయకుడు ఆలం ఖాన్ పల్లి లక్ష్మిరెడ్డి -7లో

నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే

"నవోదయం 2.0" ధ్యేయం..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

నాటుసారా తయారీపై టోల్ ఫ్రీ నెం : 14405 కు కాల్ చేసి సమాచారమివ్వండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైఎస్ఆర్ జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే.. నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో.. సమూలంగా నాటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తోకలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి -7లో

కమనీయం.. త్రేత్రేశ్వరుని కళ్యాణం

పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన టిడిపి మండల అధ్యక్షులు
కళ్యాణ మహోత్సవంలో భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

విశాలాంధ్ర -రాజంపేట: జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన హత్యరాల శ్రీ శ్రీ శ్రీ కామాక్షి మీనాక్షి త్రేతేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం వేద పండితుల ఆశీర్వాదం నడుమ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపిం చారు. ఈ మహోత్సవానికి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు కుటుంబ సమేతంగా, అన్నమయ్య జిల్లా కాకతీయ సేవా సమితి అధ్యక్షులు గొల్లపూటి శివనారాయణ చౌదరి స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఆలయ నిర్వహకులు సాంప్రదాయబద్ధంగా మంగళ వాయిద్యాలతో స్వామి వారికి సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తనివి తీరా, కనులారా వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆదిదంపతులు కళ్యాణంలో.. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం పూజలు చేసినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హత్యరాల మాజీ చైర్మన్ పూల నరసింహులు, మాజీ మండల అధ్యక్షులు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, హత్యరాల గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈశ్వరయ్య నాయుడు లో, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, -7లో

జిల్లా స్థాయి సైన్స్ డేని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి డైట్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 28వ తేదీన జిల్లాస్థాయి జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ కోసం సైన్స్ ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత అను అంశంపై క్విజ్, సెమినార్ నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఎలిమెం టరీ స్థాయి (1-8 తరగతు లు) విద్యార్థులకు, సెకండరీ (9-10 తరగతులు) విద్యార్థులకు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేటట్లు సైన్స్ ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు చొరవచూపాలన్నారు. అన్ని పాఠశాల లలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఒక వేడుకలాగా నిర్వహించాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

తొండూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర- తొండూరు: తొం దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం టి.బి ముక్తి పంచాయాత్ టీం ఆకస్మిక చేసింది. టీం సభ్యులైన డాక్టర్ మహమ్మ ద్, డాక్టర్ శ్రావణ్ కుమా ర్లు ఇప్పటి వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నమోద యిన క్షయ వ్యాధి కేసుల సంఖ్య, చికిత్స పొందు తున్న వారి సంఖ్య, చికిత్స మధ్యలో ఆపివేసిన వారు, మరణించిన వారి వివరాలు, రోగులకు మందులు అందుతున్నాయా లేదా అను అంశాలపై వారు ఆరాతీశారు. వారు మాట్లాడుతూ 2030 వాటికి భారత దేశం నుండి క్షయ వ్యాదిని తరిమి వేయాలని భారత దేశాన్ని టి.బి ముక్త భారత్ గా తీర్చి దిద్దలని క్షయ వ్యాధి లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కావున గుర్తించిన ప్రతి రోగికి మందులు ఆశా కార్యకర్త ద్వారా వంద శాతం డాట్స్ గా నియమించి అందరికీ చికిత్స. మరియు రోగులకు పోషకాహార ము తీసుకోనేలా అవగా హన స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా పోషకా హార లబించు లాగ చూడాలన్నారు. క్షయ వ్యాధికి సంబంచిన రికా ర్డులు. నివేదికలు పరిశీలించారు. గళ్ళ పరీక్ష చేయు విధానము గూర్చి పరిశీలించారు. క్షయ వ్యాధి లేని భారత దేశం మన లక్ష్యమ ని తెలిపారు. కార్య క్రమంలో డాక్టర్ ఆరిఫుల్లా, డాక్టర్ రేష్మా, ఫార్మ సిస్ట్ ఓబులేసు, సిహెచ్ఓ సోమేశ్వరి,ప్రసన్న, సాయిదివ్య పాల్గొన్నారు.

మార్కెట్ గేటును అధికారులు నిర్ణయించిన మేరకే వసూలు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో దినసరి మార్కెట్ గేటు వసూళ్ల మొత్తాలు అధికారులు నిర్ణయించిన మేరకే వసూలు చేయాలని మండల సీపీఐ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సమితి ఆధ్వర్యంలో కమీషనర్‌కు వినతిపత్రం సమర్పిం చారు. సదరు కాంట్రాక్టరు అధిక మొత్తాలు వసూలు చేయడం ద్వారా వ్యాపారులకు ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయని వినతిపత్రంలో గుర్తుచేశారు. ఇక్కడ అధిక మొత్తాలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి భవానీ శంకర్‌తో పాటు తుపాకుల ఓబుల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డి, వడ్డెమాను ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు ట్రేడ్ లైసెన్సులు చెల్లించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని వ్యాపారులు గడువులోపు ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ కోరారు. నేడు శుక్రవారం లోపు రెన్యువల్ చేసుకోవాలని లేని యెడల మార్చి 1వ తేదీ నుండి 25శాతం అపరాధ రుసుం చెల్లించవలసి ఉంటుందని ఆయన వివరించారు. వ్యాపారులు సకాలంలో తమ ట్రేడ్ లైసెన్సలను పునరుద్ధరించుకొని పట్టణ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని ఆయన సూచించారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ దేశాభివృద్ధికి తోడ్పడాలి

విశాలాంధ్ర- రాయచోటి: భారతదేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ వినాశనానికి కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడాలని జెవివి ఫౌండర్ డాక్టర్ బ్రహ్మారెడ్డి కోరారు. రాయ చోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశా లలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కోసం ఇన్నైరింగ్ మైండ్స్ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెవివి ఫౌండర్ డాక్టర్ బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అర్థము లేని చిక్కు ముడులు విప్పి ప్రజలకు సుఖమైన జీవితా న్ని అందించే సైన్స్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్ల ల్సిన బాధ్యత విద్యార్థిని విద్యార్థులపై ఉందన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించే వారికి ప్రజలు దూరంగా ఉండాలని వీరి వల్ల సమాజ పురోగతి ఆగిపోతుం దన్నారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెం ట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానమే దేశ ప్రగతికి సోపానం అని అభిప్రాయ పడ్డారు. భారతదేశం లో మేధోసంపత్తికి కొదవలేదని శాస్త్రీయ దృక్పథం పరిశోధనాసక్తి వల్లనే నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు మానవాళి అభివృద్ధికి విజ్ఞానం వికాసం ఏ విధంగా దోహదపడుతుందో గేయ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం డాక్టర్ బ్రహ్మారెడ్డిని ఘనంగా సన్మానిం చి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టను కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక నిధిని ప్రభుత్వం మం జూరు చేయాలని ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు కట్టా యానాద య్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒంటిమిట్ట తహసిల్దార్ రమణమ్మకు గురువారం వినతి పత్రం అందించారు. ఒంటిమిట్ట మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంటలు పండక కరువు పరిస్థితి నెలకొన్నాయి అన్నారు ఒంటిమిట్ట చెరువు కింద కాలువ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు ఉపాధి పని చేసే కూలీలకు గడ్డపార పారా బుట్ట పంటి పనిముట్లు ఉచితంగా అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు ఒంటిమిట్ట చెరువు కింద 19 కాలువలు ఉన్నాయన్నారు మలకాటుపల్లె సాలా బాద్ ఒంటిమిట్ట పెద్దకొత్తపల్లి రైల్వే స్టేషన్ చెర్లోపల్లె నడింపల్లి గ్రామాల్లో భూములు ఉన్నాయన్నారు. ఉపాధి హామీ కింద పనులు చురుగ్గా సాగుతున్నాయ న్నారు. వేసవికాలంలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో చలవ పందిళ్లు వేసి మంచినీరు మజ్జిగ ఏర్పాటు డిమాండ్ చేశారు. ఒంటిమిట్ట మండలంలో అనేక చెరువు ఉన్నాయన్నారు. ఆ చిరున సందర్భించి కరువు పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఒంటిమిట్ట మండలంలో పలు గ్రామాల్లో వర్షాభావ పరిస్థితి నెలకొని బోర్లు ఎండిపోయే పంటలు ఎండిపోతు న్నాయి అన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతు సమస్యలు నీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు చింతరాజు పల్లె మంటపం పల్లె గ్రామాల్లో ప్రజలకు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు గఫూర్ పాల్గొన్నారు.

కలసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం

విశాలాంధ్ర-చెన్నూరు : అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకుందామని హిందూ ఐక్యవేదిక సభ్యులు, గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గురువారం చెన్నూరులోని పార్కు ఆవరణంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహక రించాలని, రస్తాలోకి ఆక్రమణలు చేపట్టకుండా అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రధాన రస్తాలో ఆక్రమణల తొలగింపు చేపట్టడం జరుగుతుం దన్నారు. ఎన్నో ఏళ్లుగా నాటి ట్రంకు రోడ్డు అప్పటి టిడిపి ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి చొరవతో ఆర్ అండ్ బి రోడ్డుగా వెడల్పు చేయటం జరిగిందన్నారు. దీంతో చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధి నుండి కొండపేట బ్రిడ్జి వరకు ఇరువైపులా జరిగిన ఆక్రమణలు తరచూ ప్రమాదాలు ఉన్నాయని, రాకపోకలకు ఇబ్బంది, ముఖ్యంగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. చెన్నూరులోని ఆర్ అండ్ బి రోడ్డుకే కాక పంచాయతీలోని పలుచోట్ల ఇదే పరిస్థితి ఉందన్నారు. అంతేగాక ఆక్రమణల తొలగించే అధికారం గ్రామ పంచాయతీకి ఉన్నాయని, పంచాయతీ సిబ్బంది ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. నిర్మాణాలు చేపట్టాలన్న పంచాయతీ అనుమతి తప్పనిసరి అని, అలాంటి పరిస్థితుల్లో ఖిల్లా మసీదులో జరిగే నిర్మాణాలపై పంచాయతీ సిబ్బంది మౌనంగా ఉంటే ఎలా అని వారు ప్రశ్నించారు. 1991 చట్టం ప్రకారం ప్రార్థన మందిరాలలో ఎలాంటి వాణిజ్యపరమైన నిర్మాణాలు చేపట్టకూడదని చట్టం ఉన్న మసీదులో నిర్మాణాలు జరుగుతుంటే కల్లప్పగించి చూస్తున్నారే తప్ప వాటిని ఆపలేకపోయారని వారు ప్రశ్నించారు. ఎక్కడపడితే అక్కడ కట్టడాలకు పునాదులు తీస్తున్నారని, అడ్డుకోకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించకపోతే భవిష్యత్తులో మేజర్ గ్రామపంచాయతీ అయిన చెన్నూరు ఇరుకు రోడ్లుగా, ఆక్రమణలకు నిలయంగా మారుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముదిరెడ్డి శివరామిరెడ్డి, జివిఎన్ భాస్కర్ రెడ్డి, కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, హరి, గుమ్మల్ల మధుసూదన్ రెడ్డి, అల్లి శ్రీరామమూర్తి, భోకుల కిట్టు, శ్రీకాంత్ రెడ్డి, పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, కల్లూరు ఓబుల్ రెడ్డి, పాత కుంట రమేష్ రెడ్డి, నీలం వెంకట సుబ్బారెడ్డి, నీలం గోవిందరెడ్డి, గుమ్మల్ల మధుసూదన్ రెడ్డి, వార్డు మెంబర్ మహేశ్వర్ రెడ్డి, మండల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గంగమ్మ తిరుణాలలో అపశ్రుతి

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల మండలం తుమ్మలపల్లె గ్రామంలో గుర వారం నిర్వహించిన గంగమ్మ తిరుణాలలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన సిరిబండి కార్యక్రమంలో సుదర్శన్ అను వ్యక్తి సిరిబండి చక్రాల కింద పడి తీవ్రగా గాయపడ్డారు. నడుములు విరగడంతో సుదర్శన్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా ఇదే సిరిబండి కింద పడి ఓ వ్యక్తి మృత్యుకుహరంలోకి జారుకున్నారు. ఈ ఘటన మరువక ముందే మళ్లీ ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడటం చర్చనీయాంశ మైం ది. సిరిబండి కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పలువురు వ్యాఖ్యానించారు.

ట్రిబుల్‌ఐటీలో అభియంత్ టెక్నికల్ ఎక్స్‌పో ప్రారంభం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ఐటీ కళాశాలలో అభియంత్ టెక్నికల్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని వీసీ ప్రొఫెసర్ విజయకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల జరుగునుందని అధికారులు వెల్లడించారు. ఆర్కే వ్యాలీ క్యాంపస్ విద్యార్థు లు పలు రకాల టెక్నికల్ ఎక్స్ బిట్స్‌ను బిల్డింగ్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను వీసీ, డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్, డీన్ అకడమిక్స్ రమేష్ కైలాస్‌లు సందర్శించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల లోని సృజనాత్మకత బయట పడుతుందని, అదే విధముగా భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందని విజయ్ కుమార్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం...

విశాలాంధ్ర - కడప : వల్లూరు మండలం కడప -తాడిపత్రి జాతీయ రహదారి గణేష్ పురం వద్ద 02-03- 2025 ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అభ్యుదయ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెం ట్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. మార్చి రెండవ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు వంశీ విహారి, డాక్టర్ సాయి చరిత సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహి స్తున్నారు. వైద్య శిబిరం నందు క్యాన్సర్, రక్తహీనత, ట్రాన్సేట్ ,విష జ్వరాలు ,కీళ్ల నొప్పులు మొదలగు చికిత్సలు అందించ బడును ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని అభ్యుదయ ఎడ్యుకేషన్ రూరల్ డెవల ప్మెంట్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు.

దర్శనానికి వెళ్తూ మహిళా భక్తురాలు మృతి

విశాలాంధ్ర -రామసముద్రం : దర్శనానికి వెళుతూ మహిళ భక్తురాలు మృతి చెందిన సంఘటన గురువారం రామసముద్రం మండలంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలు కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా గుండ్లపురం గ్రామానికి చెందిన మునియప్ప భార్య వెంకటమ్మ (75) శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బలసముద్రం వద్ద కొండపై వలసిన వాల్మీశ్వర స్వామి దర్శనం కోసం వచ్చింది కొండపైకి నడిచి వెళుతూ మృతి చెందినట్లు తెలిపారు. భక్తురాలు మృతి చెందడంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

తోళ్లగంగన్నపల్లిలో ఇంటిలో చోరీ

విశాలాంధ్ర - కడప: వల్లూరు మండలం కడప - తాడపత్రి జాతీయ రహదారి తోళ్లగంగన్నపల్లి గ్రామం వద్ద ఓ ఇంటిలో చోరీ చేసి దుండగులు 13.5 తులాల బంగారు, రూ.2.5 లక్షల నగదును దోచుకెళ్ళారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు తోళ్లగంగన్నపల్లి గ్రామానికి చెందిన మామిళ్ల గురువిరెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లాలోని అల్లాడుపల్లె దేవలాలకు వెళ్లారు. ఇంటిలో ఎవరు లేరని విషయం తెలుసుకున్న దుండగులు ఇంటి మెయిన్ డోర్ లాక్ పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి చోరీ చేశారు. గురువిరెడ్డి గురువారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా డోర్ లాక్ పగలగొట్టి ఉండడంతో ఇంటిలో పరిశీలించగా బంగారు, నగదు చోరీ అయిన విషయం గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలాన్ని కమలాపురం సిఐ రోషన్ పరిశీలించారు.

భూ వివాదంలో మహిళపై దాడి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని బుర్రలదిన్నెపల్లికి చెందిన అంజనమ్మ పై అదే ఊరికి చెందిన శ్రీను కుటుంబీకులు దాడి చేసినట్లు గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం నారాయణ బాబు గురువారం పోలీస్ స్టేషన్ ఎదుట తెలియజేశారు. బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో పై కర్రలతో దాడి చేయడంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ వారి వలన ప్రాణహాని ఉందని, 2:03 సెంట్లు డీకేటి భూమిని లాక్కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆ స్థలం కోసమే దాడి చేశారని వారు తెలియజేశారు. మా స్థలం మాకు ఇప్పించి, తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయమై సుండుపల్లి ఎస్సై శ్రీనివాసులను ఫిర్యాదు చేశారు. విచారించి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

కూటమిది దుర్మార్గపు పాలన : వైసీపీ

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలో అరాచకం కట్టలు తెంచుకొంటోందని, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నియంత పాలన చేస్తున్నారంటూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కక్షలతో రాజకీయ ప్రత్యర్థులను, కళాకారులను, విశ్లేషకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. మహాశివరాత్రి లాంటి పర్వదినాన కూడా చంద్రబాబు అక్రమ అరెస్టులను ఆపలేదన్నారు. ప్రముఖ దర్శకుడు, నటుడు, రచయిత పోసాని అరెస్టుతో చంద్ర బాబు నాయుడి కక్ష రాజకీయాలు పతాక స్థాయికి చేరాయన్నారు. తన కక్షలను తీర్చుకోవడానికి ఏకంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారనడానికి ఇది నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న తప్పుడు రాజకీయం, తప్పుడు విధానాలను, ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపుతున్న వారిపై కక్ష సాధించడానికి పోలీస్ యంత్రాం గాన్ని, వ్యవస్థలను దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే రెండు రోజులుగా మళ్లీ అరెస్టులు ఊపందుకున్నాయని చెప్పారు. అక్రమ నిర్బంధాలు, అక్రమ సెక్షన్లకు దిగితే కోర్టులకు ఈడుస్తా మని హెచ్చరిక చేశారు. నమోదవు తున్న అక్రమ కేసులను పార్టీ తరఫున ఏ స్థాయికి అయినా తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి పోలీస్ అధికారులు బలి పశువులు కావద్దని హెచ్చరిస్తున్నట్లు రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

నంది ఉత్సవంపై బ్రహ్మంగారి గోవింద మాంభ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రంను వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవం భాగంగా గురువారం ఉదయం తెల్లవారుజాము నుండి బ్రహ్మంగారి సుప్రభాతం నామ కీర్తనం ఉపనిషత్ పారాయణం ఎనిమిది గంటలకు అభిషేకం సహస్ర నామార్చన, బలిహరణం నవగ్రహ హెూమము, 10 గంటలకు మోహిని అలంకారోత్సవము, మధ్యాహ్నం 12 గంటలకు నామ సంకీర్తన భజన పారాయణ, రాత్రి 8 గంటలకు హరికథ కాలక్షేపం 9 గంటలకు నంది ఉత్సవంపై బ్రహ్మంగారి గోవింద మాంభ గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ప్రత్యేకంగా పోలేరమ్మ ఆలయం సమీపంలో మంచినీళ్లు మజ్జిగను వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వ ర్యంలో ప్రత్యేకంగా చేశారు. కళ్యాణ మహెూత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణంలో బ్రహ్మంగారిమఠం కంది మల్లాయపల్లె పురస్థాన ప్రజలు స్వాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తోట్లపల్లె అచలానంద ఆశ్రమం మఠాధిపతులు శ్రీ విరజానంద స్వాముల వీరబ్రహ్మేం ద్ర స్వాములవారి దిగవంత మఠాధిపతులు కుమారులు, వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి వీరభట్లమయ్య దత్తాత్రేయ స్వామి దివంగత మఠాధిపతులు రెండో భార్య మారుతి మహాలక్ష్మి కుమారులు, గోవింద స్వామి భక్తులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గేటు వసూళ్ల వేలం వాయిదా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక దినసరి మార్కెట్ గేటు వసూళ్లకు సంబందించిన వేలంపాట వాయిదా పడింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శేషఫణి మాట్లాడుతూ గురువారం జరగాల్సిన మార్కెట్ బహిరంగ వేలం అనివార్య కారణాల రీత్యా వాయిదా పడిందని స్పష్టం చేశారు. తిరిగి మార్చి 5వతేదీ బుధవారం నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. వేలంలో పాల్గొనదలచిన వారు 4వ తేదీ మధ్యాహ్నం 12గంటల లోపు రూ.5లక్షలు దరావత్తు రూ.5వేలు ఎంట్రీ ఫీజు (వాపసు ఇవ్వబడదు) అలాగే రూ.4లక్షలకు పూచీకత్తు సమర్పించాల్సి ఉందని కమీషనర్ శేషఫణి తెలిపారు.

కర్నాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని పెద్దరంగాపురం క్రాస్ వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం ప్యాకెట్లు గురువారం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బంది పెద్దరంగాపురం క్రాస్ వద్ద ఓ వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు గమనించారన్నారు. తీరా అతని పరిశీలించగా సుమారు 45 మద్యం ప్యాకెట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇతర రాష్ట్రాలకి చెందిన మద్యాన్ని అమ్మడం నేరం అని మరియు అక్రమ మద్యానికి సంబంధించిన సమాచారం ప్రజలు ఎక్సైజ్ అధికారులకి తెలియచేయాని అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతారు అని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు స్వర్ణాంధ్ర.. జగన్‌కు ప్రతిపక్షహోదా పిచ్చి మానేదెలా: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: చంద్ర బాబు కు స్వర్ణాంధ్ర 2047 పిచ్చి,జగన్ కు ప్రతి పక్ష నాయకుని హెూదా పిచ్చి పట్టుకుంది తప్ప రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా గురించి ఇద్దరూ పట్టించు కోవడం లేదని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు.గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్ర బాబు స్వర్ణాంధ్ర 2047 గురించి పదే పదే ప్రస్తావించడం హాస్యాస్పదం అన్నారు.టిడిపి కూటమి కి ప్రజలు అధికారం ఇచ్చింది 2029 వరకు మాత్రమే.ఆ లోపల ఏమి చేస్తారో చెబితే సమంజసంగా ఉంటుంది.అది కాకుండా పదేపదె 2047 గురించి మాట్లాడడం విడ్డూరం. రాష్ట్రం మద్యాంధ్ర, జూదాంధ్ర, డ్రగ్గాంధ్ర, గంజాయి ఆంధ్ర, అప్పుల ఆంధ్ర కాకుండా చూస్తే అదే పది వేలని తులసి రెడ్డి చురకలంటించారు. ప్రజా సమస్యలను గాలికొదిలి ప్రతి పక్ష నాయకుని హెూదా ఇవ్వాలని జగన్ పదేపదే అడగడం మూర?త్వం .అసెంబ్లీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం ప్రతి పక్ష నాయకుని హెూదా రావాలంటే మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 10 శాతం సభ్యులు వైకాపా పార్టీకి వుండాలి.అంటే 18 మంది వుండాలి.కానీ 11 మంది మాత్రమే వున్నారన్నారు. ఈ విషయం తెలిసి కూడా ప్రతి పక్ష నాయకుని హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా,లేకుంటే రాను అని జగన్ చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సంజీవిని.ఇది ఆంధ్ర ప్రదేశ్ హక్కు.ప్రత్యేక హెూదా వస్తె కేంద్ర పన్నుల్లో రాయితీలు వస్తాయి.వీటి కోసం పెట్టుబడి దారులు పెట్టుబడులు పెడతారు. నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుందన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో,విదేశీ ఆర్థిక సంస్థల సహకారం తో అమలయ్యే ప్రాజెక్టులలో రాష్ట్రా నికి ఆర్థిక వెసులుబాటు లభిస్తుందన్నారు. ఇకనైనా స్వర్ణాంధ్ర 2047 నినాదాన్ని చంద్ర బాబు,ప్రతి పక్ష హెూదా నినాదాన్ని జగన్ పక్కన పెట్టి ప్రత్యేక హెూదా కోసం పోరాడాలని సూచించారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ సం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	కొడతాల ప్రసన్న లక్ష్మి, కొడతాల పవన్ కుమార్ LP0000000179424	20-సెప్టెంబరు-2024 16- సెప్టెంబరు-24 నాటికి రూ.1415544	సర్వే నం.1210, వార్డ్ నం.4, చిలంకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఎర్రగడ్డ మండలం, కడప జిల్లా, యర్రగుంట్ల, ఆంధ్రప్రదేశ్-516310, పైకి ఎం 0-01 సెంట్లు, 80.66 చదరపు గజాల భూ విస్తీర్ణం. హద్దులు: ఉత్తరం: శ్రీ చంద్ర ఖాళీ స్థలం, దక్షిణం: శ్రీ రాఘవరెడ్డి ఖాళీ స్థలం, తూర్పు: రాస్తా, పడమర: శ్రీ ప్రసాద్ యొక్క ఇల్లు.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 22-ఫిబ్రవరి -2025

తేదీ: 28.02.2025
ప్రదేశము: కడప
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పోటీలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాజ అభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర అనే అంశం పైన వకృత్వపు పోటీలు మరియు జనరల్ సైన్స్ బయోటెక్నాలజీ పైన క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ సైన్సు దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులలో శాస్త్రీయతను పెంపొందించటంలో ఇటువంటి కార్యమాలు తోడ్పడుతాయని తెలియజేసారు. జంతు శాస్త్ర శాఖ వారి ఆధ్వర్యంలో వకృత్వపు పోటీలు నిర్వహించి మొదటి ద్వితీయ తృతీయ విద్యార్థులకు బహుమతులను సైన్స్ దినోత్సవం రోజు ప్రధానం చేస్తారని డాక్టర్ వై.సావిత్రి తెలియజేశారు. అలాగే క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచినటువంటి రెండు టీంలను డాక్టర్ బి రాజేశ్వరి అభినందించారు. కార్యక్రమంలో కల్పన రామచంద్ర సురేష్ మహేష్ నాగేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు షాహిన్, మహేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ వద్ద యువకుడు ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మండలం కాకరవాడ గ్రామానికి చెందిన దండే రాజమహేంద్ర రెడ్డి కుమారుడు దండే హరీష్ రెడ్డి (28) ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై మంగళవారం ఉదయం ఐదు గంటలకు జమ్మలమడుగు రైల్వేస్టేషన్లో ధర్మవరం ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతు సేవా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం చింతల చెరువు రైతు సేవా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది..పలు రకాల రిజిస్టర్లు లను పరిశీలించడం జరిగింది.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో సమీక్ష నిర్వహించడం జరిగింది. పురోగతిని తెలుసుకోవడం జరిగింది. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రక్రియ ను తనిఖీ చేయడం జరిగింది.ఈ పంట నమోదు , రైతుల ఈ కే వై సి ప్రక్రియను మార్చ్ 3 వ తేదీలోపు పూర్తి చేసి సామాజిక తనిఖీ కి సిద్ధంగా ఉండాలి అని సిబ్బందికి సూచించారు. సచివాలయం సిబ్బంది, గ్రామ కార్య దర్శి తో కిచెన్ గార్డెన్ ఏర్పాటు,హోం కంపోస్టింగ్ పై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు శ్రీ అనకర్ల పవన్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీ వేంకటేశ్వర రెడ్డి, నారిబోయిన విజయ శేఖర్,రైతులు గురజాల నర్సయ్య, పెంచలయ్య పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు మంజూరు చేయకుండా పేదల జోలికొస్తే సహించం: సిపిఐ

విశాలాంధ్ర - బద్వేలు : గత సంవత్సర కాలంగా బద్వేల్ మండలం శ్రీ కొత్తపల్లి వద్ద భాకరాపేట వద్దగోపవరం మండలం పిపి కుంట వద్ద గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంలో రెవెన్యూ అధికారులు జాప్యం చేయడాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో శ్రీ కొత్తపల్లి పీ.పీ గుంట ఏ.బి బర్దన్ కాలనీవాసులు గత ఆరు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను గురువారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేదలు మండల వ్యాప్తంగా ఉన్న వారు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు రేకుల షెడ్లు వేసుకొని జీవిస్తున్నారని అలాంటి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తాసిల్దార్, ఆర్డీవో, దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతో విదిలేని పరిస్థితుల్లో రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారని ఇంత జరుగుతున్న ఏ ఒక్క రెవెన్యూ అధికారి కనీసం అటు వైపు రాకపోవడం శోచనీయం అని పేదల పట్ల రెవెన్యూ అధికారులు అలసత్వం చేస్తున్నారు బద్వేలు గోపారం మండలాల్లోకబ్జాల పరంపర బకాసురులు కబ్జాదారులు ఎకరాలు ఎకరాలు ఆక్రమించుకుంటే వాళ్ల పట్ల రెవెన్యూ అధికారులు ఉదాసీనంగా ఉన్నారని కేవలం రెండు సెంట్లు జాగాను పేదవాడు ఆక్రమిస్తే అదేదో అంతర్జాతీయ సమస్య అయినట్లు రూములను పడగొడతాం అని హెచ్చరిక జారీ చేయడం చూస్తుంటే భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కు కూడా కాలరాస్తున్నారు ప్రతి మనిషికి కూడు గూడు గుడ్డ ఇవ్వాల్సిన ప్రభుత్వాలు వాటి నుంచి పక్కకు వైదలడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎర్రజెండా ఆశ్రయించి భూపరటలు నిర్వహిస్తే అక్కడ కూడా పేద ప్రజలకు అన్యాయం చేయాలని అధికారులు చూస్తున్నారని అయితే పేదల జోలికి వస్తే ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జైలుకు పంపించిన ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ పేదలకు ఇంటి పట్టాలు మౌలిక సౌకర్యాలు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. దీక్షల్లో ఉన్న వారు మొక్కవోని ధైర్యంతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దీక్షలు కొనసాగించాలని కోరారు. మీరు చేస్తున్న పోరాటానికి జిల్లా పార్టీ తో పాటు ప్రొద్దుటూరు పార్టీ కూడా మీకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు ఇమ్మానుయేల్ భూ పోరాట కమిటీలా సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

నలుగురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - బద్వేలు : జిల్లా ప్రొహిబిషన్, అండ్ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు బద్వేల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సీతారామరెడ్డి, ఇన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నీలకంఠేశ్వర్ రెడ్డి పి పి కుంట చెక్పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ముగ్గురు వ్యక్తులను ఒక ద్విచక్ర వాహనమును 850 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిచ్చిన సమాచారం మేరకు నాయుడుపేటకు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేసి వారి దగ్గర నుండి 950 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది నాయుడుపేటకి చెందిన వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు ఈ కేసులోని మరో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయవలసి ఉన్నదని ఎక్సైజ్ సిఐ సీతారామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ హెడ్ కానిస్టేబుల్ ఏవి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కానిస్టేబుల్ నారాయణ,స్టేషన్ సిబ్బంది రంగస్వామి, బాల యేసు, కానిస్టేబుల్ కొండలరావు, పెద్ద హుస్సేన్ వలి, గురయ్యా, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

మాజీ ఉపముఖ్యమంత్రి అంజద్‌బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ప్రజా స్వామ్యం ఖూనీ అవుతోందని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమర్శలను కూటమి ప్రభుత్వం తట్టుకోలేక పోతుందన్నారు. అందుకే పోసానిని అరెస్టు చేశారన్నారు. ప్రజల రక్షణకు కాక రాజకీయ కక్షలకు పోలీసులను వాడుకుంటున్నారని విమర్శించారు. పోసాని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన కక్ష సాధింపు చర్యలు అమలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని అలా కాకుండా వైసిపి నాయకులపై కార్యకర్తలపై ఇటువంటి చర్యలకు పాల్పడితే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

పేరుకే దర్జీ.. బతుకుపోరులో దర్జా ఏదీ...

నేడు టైలర్స్‌డే

విశాలాంధ్ర-పులివెందుల: జీవనశైలిలో సామాజిక వృత్తులలో టైలరింగ్ ఒకటి. వివిధ ఆకృతులలో దుస్తులను తయారు చేయడంలో దర్జీ దిట్ట. ప్రపంచ వ్యాప్తంగా రెడీమేడ్ దుస్తులు మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చినా వాటికి తగ్గ దుస్తులను తయారు చేయడంలో దర్జీలు ప్రత్యేకతను చాటుతున్నారు. కానీ పేరుకు దర్జీనేకానీ బతుకుపోరులో దర్జా కన్పించలేదు. అదిరేటి డ్రస్సు మీరేస్తే అన్న పాట వింటే టైలర్ గుర్తుకువస్తారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 28వ తేదీన ప్రపంచ దర్జీల దినోత్సవం జరుపుకుంటున్నా వారు వృత్తికి తగ్గ ఫలితం అందుకోలేకపోతున్నారు. ఇంటిల్లి పాదికి ఉపాధి కల్పించే ఏకైక మార్గం టైలరింగ్ అని చెప్పవచ్చు. బతుకు పోరులో టైలరింగ్ వృత్తి ఎంతో ఉపయోగపడుతుంది. టైలరింగ్ వృత్తి చేపట్టే ప్రతి ఒక్కరూ కుటుంబ పోషణలో భాగస్వాములవుతారు. భర్త ఉద్యోగి లేదా వ్యాపారి లేదా నిరుద్యోగి జీవనయానం కోసం ఏ వృత్తి చేస్తున్నా వారికి అండగా భార్యలు కూడా కుటుంబ పోషణలో వారి వంతు కృషి చేస్తారు. దీన్ని బట్టి చూస్తే టైలరింగ్ వృత్తికి ఘనమైన చరిత్ర ఉంది. సమాజంలో సామాన్యుడు మొదలు అత్యున్నతస్థానం అలంకరించే అమాత్యులు, అధికారులు, సినీ కళాకారుల వరకు దర్జీ వృత్తిదారులతో సంబంధాలు ముడిపడి ఉంటాయి. కానీ వారి నుంచి దర్జీలు ఆర్జించగలిగేది ప్రశంసలు మాత్రమే. దర్జీలకు వయస్సు మళ్లిన తర్వాత బతుకు బరువు కావడంతోపాటు సానుభూతి మాత్రం మిగులుతుందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. వందేళ్ల క్రితం సూది దారం ఉపయోగించి చేతితో దుస్తులు తయారు చేసేవారు. జర్మనికి చెందిన విలియమ్స్ హౌవే తన భార్య దుస్తులు కుట్టుకునేందుకు పడుతున్న అవస్థలు గ్రహించారు. 1846లో తన దేశంలో 11 నెలలు ఎంతో కష్టపడి ఫిబ్రవరి 28వ తేదీన కుట్టుమిషన్ కనుగొన్నారు. అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా కుట్టుమిషన్లు

వినియోగంలోకి వచ్చాయి. అందువల్లనే ఫిబ్రవరి 28న ప్రపంచ వ్యాప్తంగా దర్జీల దినోత్సవం జరుపు కుంటున్నారు. .సమాజంలో ఎంతో మంది దర్జీలు వారి బతుకుదెరువు కోసం కష్టపడుతున్నారు. వీరందరూ ప్రభుత్వ ఆదరణ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఏటా అర్హత కలిగిన టైలరుకు రూ.10వేల ఆర్థికసాయం అందిస్తోంది. ఇందుకు టైలర్లు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఇదే తరహాలోనే టైలర్లకు మరింత చేయూతనందించాల్సి ఉంది. ఈ సందర్భంగా పలువురు టైలర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ప్రోత్సాహకాలు లేకపోవడంతో తమ జీవితాలు దర్జాకు దూరమవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రత్యేకించి ప్రస్తుతం ఫ్యాషన్ రంగం విస్తరించడం, అందుకు ధీటుగా రెడీమేడ్ షోరూంలు ఏర్పాటుతో టైలర్స్ ఆర్థికాభివృద్ధికి దూరమవుతున్నామన్నారు. దశాబ్దాల పాటు తమ హక్కుల కోసం, ప్రభుత్వ ఆదరణ కోసం ఆశగా ఎదురు చూస్తున్నామన్నారు. . ప్రస్తుతం జిల్లాలో వేలాది మంది స్త్రీ, పురుషులు, యువత టైలరింగును నమ్ముకుని కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. టైలర్లందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. నివాసస్థలాలతో పాటు ఇళ్ల నిర్మించుకునేందుకు నిధులు కేటాయించాలన్నారు. నేతన్నల తరహాలోనే 50 ఏళ్లకు పింఛన్లు, పిల్లల చదువులకు ఫీజుల చెల్లింపుల్లో రాయితీలు, టైలరింగ్ షాపులకు విద్యుత్తు ఛార్జీలు విధింపులో రాయితీ కల్పించాలని వారు కోరుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం స్పందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

పలు వార్డుల్లో కమీషనర్ పర్యటన

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పట్టణ పర్యటన లో భాగంగా మైదుకూరు రోడ్డులోని బాలాజి నగర్-2 వద్ద ఉన్న చెత్త పాయింట్‌ను మున్సిపల్ కమీషనర్ పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. అలాగే వైఎంఆర్ కాలనీలోని నారాయణ స్కూల్ వద్ద అక్కడి ప్రజలు సమస్య తెలుపగా అక్కడ కాలువ నందు పేరుకు పోయిన సిల్ట్‌ను పారిశుద్ధ్య కార్మికులచే తొలగించారు. రాజ రాజేశ్వరి అపార్ట్‌మెంట్ నందు ప్రజలకు ఆన్ సైట్ కంపోస్టింగ్‌పై అవగాహన కల్పించవలసింగా సంబంధించిన వార్డు శానిటేషన్ సెక్రటరీకి ఆదేశించారు. రామేశ్వరంలోని సాయి బాబా గుడి వద్ద ఉన్న కాలువ యందు పేరుకుపోయిన సిల్ట్‌ను పారిశుద్ధ్య కార్మికులచే తొలగించారు. అలాగే రామేశ్వ రం దేవాలయాల యందు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఎస్.నూర్‌బాషా పాల్గొన్నారు.

2వ తేదీన అట్లూరు మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో భాస్కర్ బాబు

విశాలాంధ్ర- అట్లూరు : అట్లూరు మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఆదివారం 2వ తేదీన ఉదయం 10:30 గంటలకు అట్లూరు స్థానిక శ్రీ శక్తి సభా భవనం నందు ఎంపీపీ, జెడ్పిటిసి మరియు ప్రజాప్రతి నిధులైన సర్పంచులు, ఎంపీటీ లు ఆధ్వర్యం లో సమావేశం నిర్వహిస్తామని మండల అభివృద్ధి అధికారి భాస్కర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశా నికి మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావలసిందిగా కోరడమైనది అన్నారు.

ఎస్సారైటి విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబర్ 2024-జనవరి 25లో ఫస్ట్ బి.టెక్ మరియు ఎంబీఏ ఫస్ట్ సెమిస్టర్ వారికి నిర్వహించిన అటానమస్ ఫలితాలలో సీ.ఎస్.ఈ నందు నవ్య శ్రీ-9.67, మహాలక్ష్మి మరియు నజియాలు-9.59, నూర్ అర్షియా-9.56, ఈ.సీ.ఈలో సబీనా-9.56, సురేంద్ర-9.27, ఉన్నతి మరియు సిరిచందన-9.12, ఏఐఅండ్ఎంఎల్‌లో సునంద మరియు వినీత-8.83, వాణి-8.68, హుస్సేన్ బాషా-8.51, సివిల్ నందు శివ గౌరీ-7.91, జస్వంత్ రెడ్డి-7.66, చిత్రనాథ్-7.23, ఈఈఈ నందు జగదీష్-6.92 మరియు ఎంబీఏ నందు షమీన్ మరియు పవిత్ర-9.00, సమద్ దస్తగిరి మరియు కరిష్మా 8.86, వరలక్ష్మి మరియు అభిలాష్ 8.71 శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు దక్కించుకున్నారని ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు అభినందించారు.

కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించాలి

కమీషనర్‌కు వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను కాంట్రాక్టర్లకు త్వరితగతిన చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు మున్సిపల్ కాంట్రా క్టర్లు వినతిపత్రం సమర్పించారు. గురువారం మున్సి పల్ కమీషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన అనంత రం కాంట్రాక్టర్లు పత్రికల వారితో మాట్లాడారు. ప్రొద్దు టూరు మున్సిపల్ పరిధిలో పనులను పూర్తి చేసి ఏడాది గడిచినా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ పరిధిలో వివిధ వార్డులలో సాధారణ నిధుల నుండి 12కోట్ల రూపాయల పనులు, అలాగే స్పెషల్ గ్రాంట్ నిధుల నుండి 13కోట్లు మొత్తం 25కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. కాంట్రాక్టర్లు అందరూ బిల్లులు రాక అగమ్యగోచరలో ఉన్నారన్నారు. బిల్లులు చెల్లించని పక్షంలో వడ్డీల భారం, అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసు కోవాల్సి వస్తుందని, త్వరగా బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కమీషనర్‌కు వినతిని అందించారు. కమీషనర్ స్పందించి మాట్లాడు తూ కాంట్రాక్టర్లకు ఏప్రిల్ మాసంలో విడతల వారీగా బిల్లులను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కమీషనర్‌కు వినతిపత్రం అందించిన మున్సిపల్ కాంట్రాక్టర్లు రామకృష్ణారెడ్డి, సందీప్, శ్రీధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రహాసరెడ్డి, గురివిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరూర్ వైశ్య బ్యాంక్ రెండవ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే మైదుకూరు రోడ్డులో కరూర్‌వైశ్య బ్యాంక్ రెండవ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నామని రీజనల్ మేనేజర్ పొన్నూరు సత్యనారాయణ పేర్కొన్నారు. మైదుకూరు రోడ్డులో కరూర్ వైశ్య బ్యాంక్ రెండవ బ్రాంచ్‌ను మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున ప్రారంభించారు. అనంతరం తిరుపతి రీజనల్ మేనేజర్ పి.సత్యనారా యణ మాట్లాడుతూ 1916లో కరూర్‌వైశ్య బ్యాంక్‌ను స్థాపించడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యం కోసం ఇప్పటివరకు 873బ్రాంచ్‌లను ఏర్పాటుచేసి సేవలను అందిస్తున్నామని తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా 41బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. ప్రొద్దుటూరులో రెండవ బ్రాంచ్‌ను మైదుకూరు రోడ్డులో ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్యాంక్ ద్వారా ఇండస్ట్రియల్ రుణాలు, బంగారు నగలపై రుణాలు, హౌసింగ్, ఎడ్యుకేష నల్, వ్యాపార రుణాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు లక్షా 80వేల కోట్లు వ్యాపార లావాదేవీలు జరిగాయన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని వ్యాపారస్థులు, ప్రజలు ఎంతో ఆదరణతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు రెండవ బ్రాంచ్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రెండవ బ్రాంచ్ ద్వారా ప్రజలు, వ్యాపారస్థులు సేవలు పొందాలని కోరారు. ఈ సమావేశంలో గాంధీ రోడ్డు శాఖ బ్రాంచ్ మేనేజర్ సునీల్‌కుమార్, మైదుకూరు రోడ్డు రెండవ బ్రాంచ్ మేనేజర్ సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులపై హర్షం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో దేవదాయ శాఖ సహాయ సహకారాలతో ప్రజలు భక్తుల విశ్వబ్రాహ్మణ సోదరులు అందరు సలహాలతో సూచనలతో అభివృద్ధి జరుగుతున్న పనులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విశ్వబ్రాహ్మణుల రాష్ట్ర అధ్యక్షుడు రామస్వామి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామితో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను పరిశీలించిన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠానికి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను, నూతనంగా నిర్మించిన కళ్యాణకట్టను, భక్తుల సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని కేవలం 50 రూపాయలతో దర్శనం, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నందుకు భక్తులకు అనుగుణంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణమండపంను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పార్కు క్యూలైన్ అన్నదాన ప్రసాదశాల, ఆలయ పరిసర ప్రాంతాలలో పోలేరమ్మ గుడి వద్ద ఐమాస్ లైట్లు ను ఆలయ ప్రాంగణంలోఫ్లోరింగ్, శ్రీ కనుమ పోలేరమ్మ గుడి లను అక్కడ ప్రహరీ గోడ, నీళ్లట్యాంకు, షాపింగ్ కాంప్లెక్స్, గుడి వద్ద ఆర్చి, పోలేరమ్మ గుడి ఇరువైపులా రేకుల షెడ్లు, గెస్ట్ హౌస్, ఫ్లోరింగ్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వెనుక భాగాన ఉన్న మురికి కాలువను పరిశీలించారు. గతంలో కన్నా ఇప్పుడు చాలా అభివృద్ధి పనులు జరిగాయని అలాగే దేవస్థానం గతంలో కన్నా ఇప్పుడు ఇంకా ఆదాయం పెంచారని ఫిట్ పర్సన్ చేపట్టిన పనులపై. నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. దేవస్థానం అభివృద్ధి పనులకు నా వంతు సహాయం చేస్తానని ఆయన అన్నారు. గతంలో అలాగే గుడి వద్ద ఇరుగ్గా షాపులు ఉన్నాయి. ఇప్పుడు వెడల్పుగా రథం వెళ్ళుటకు చాలా వీలుగా ఉందన్నారు. అలాగే దేవస్థానం సిబ్బందికి జీతాలు పెంచడం హర్షనీయమన్నారు. దేవస్థానం ఆస్తుల వివరాలను (ప్రాపర్టీ) 43 రిజిస్టర్ ప్రకారం చేయడం అభినందనీయమన్నారు. దేవస్థానం జగద్గురు శ్రీమద్వి విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని, శ్రీ మాత కనుమ పోలేరమ్మను దర్శించుకున్నారు. వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అభివృద్ధి పనుల పైన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మఠం దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మసీదుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మార్చి 2వ తేదీ నుండి ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లిం ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో మరియు మసీదులు ఉన్నా ప్రాంతాలలో పర్యటించి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు నూరీ, వీఎస్ చాంద్‌బాష ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జునకు వినతిపత్రం సమర్పించారు. ముస్లింలు ఉండే ప్రాంతాలలో ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని, మంచి నీరు ఉదయం 3నుండి 6వరకు ఇవ్వాలని, వీధి లైట్లు పరిశీలించి లేని చోట్ల కొత్తవి ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్, మహబూబ్ బాషా, జీలాన్, ఇమ్రాన్, గఫార్, జాఫర్, సీ.హుస్సేన్, షకీల్, హబీబ్, రఫీక్, నాయబ్ రసూల్, అల్తాఫ్, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దల సాంప్రదాయాన్ని నేటికీ ఆచరిస్తున్న ఈతరం కుటుంబం

విశాలాంధ్ర-రాయచోటి: ఝరి మహోత్సవానికి వచ్చే భక్తులకు సంబేపల్లి మండలంలోని గుట్టపల్లి గ్రామం బట్ట వండ్లపల్లె సమీపంలోని జాతీయ రహదారిపై ప్రజలకు నిమ్మరసం జ్యూస్ అందించడం పెద్దల నాటి సాంప్రదాయం అంటున్నారు. రెడ్డివారిపల్లె గ్రామం గౌనపల్లికి చెందిన చిన్న గంగులయ్య వారి పూర్వీకుల నుండి మహాశివరాత్రి మరుసటి రోజు కలకడ మండలంలో జరిగే ఝరి మహోత్సవానికి వచ్చే భక్తులకు నిమ్మ రసం జ్యూస్ ఇవ్వడం పెద్దల కాలం నాటి ఆచారాన్ని ఈ తరం వారి కుటుంబీకులు ఆచరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అందరికీ అందిస్తామన్నారు. వారి కుమారులు శ్రీరాములు, రామానుజులు, లక్ష్మీనారాయణ తో పాటు కరాటి కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవలు అందించారు.

క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-రాయచోటి: క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దామని,క్షయ వ్యాధి నివారణ విభాగపు ఏరియా వైద్యాధి కారి డాక్టర్ రియాజ్ బేగ్ తెలిపారు. గురువారం ముక్త్ పంచాయతీలో భాగంగా సంబేపల్లి మండలం గున్నికుంట్ల గురిగింజ కుంట హెల్త్ సెంటర్లను సందర్శించి అక్కడి రికార్డ్స్ ను పరిశీలించారు. క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించడం నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, వ్యాధి గ్రసులైన వారికీ మందులు సకాలం లో అందించడం, వ్యాధి గ్రస్తులకు నిక్షయ పోషణ యోజన క్రింద నెలకు 1000 రూపాయలు డబ్బులు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాట్షస్ సూపర్ వైజర్ వెంకట సుబ్బయ్య, ఏరియా టీబీ సూపవైజర్ నాగేశ్వర, వెల్ నెస్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

బోదేషావలి దర్గా అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు

పీలేరు ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణం మదనపల్లి రోడ్డు మార్గంలోని బోదేషా వలి దర్గా అభివృద్ధికి తోడ్పాటు నిస్తూ పీలేరు పట్టణ ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటూ దర్గా ఆవరణలో ప్లాట్ఫారం నిర్మించడానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ముస్లిం మత పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. వచ్చేనెల 2న పవిత్రమైన రంజాన్ నెల పర్వదినం ప్రారంభం సందర్భంగా గురువారం దర్గా ఆవరణలో ఫ్లాట్ ఫామ్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో ముస్లిం మైనార్టీలు మత పెద్దలు పనులు పరిశీలించారు. అనంతరం ముస్లిం మైనారిటీలు దర్గా ఆవరణలో కిషోర్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ఆ అల్లా చల్లగా చూడాలని దువా ఇస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లెల రెడ్డి భాష, టిడిపి సీనియర్ నాయకులు జాఫర్, అల్లావుద్దీన్, మొహమ్మద్ పీర్, కేజీయన్ రెడ్డి భాష రహమతుల్లా అమీర్, మహబూబ్ సాహెబ్, టిడిపి నాయకులు మౌలా, అతికా షఫీ ఉల్లా, చాంద్ బాషా, షౌఖత్, నౌలాక్, దర్గా కమిటీ సభ్యులు మహబూబ్ బాషా రియాజ్ రెడ్డి భాష బోదేషా, జాఫర్ రెడ్డి భాష రఫీ తదితరులు ముస్లిం మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

అమరవీరుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధనకోసం అమరులైన అమరవీల దినోత్సవన్ని మార్చి 01 న గ్రామ, మండల నియోజకవర్గ, జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ తెలిపారు పీలేరులో పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్య సాధనకై ప్రాణాలర్పించిన అమరవీరులకు జిల్లా, నియోజకవర్గ, మండల, స్థాయిలో మార్చి 01వ తారీఖున ఘనంగా నిర్వహించి షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్య సాధనలో అమరుల త్యాగాలను గ్రామ, మండల స్థాయిలో విద్యార్థుల కు, నిరుద్యోగులకు, మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలకు తెలియచేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులందరూ మార్చి ఒకటవ తేదీన పీలేరు కేంద్రానికి చేరుకొని అమరవీరుల దినోత్సవం విజయవంతం తెలిపారు.

కూటాలమ్మ తల్లికి బోనాలు

విశాలాంధ్ర-సుండుపల్లె: భక్తుల కోరికలు తీర్చే బంగారు కల్పవల్లి అయినటువంటి శ్రీ కూటాలమ్మ తల్లికి తిరుణాల సందర్భంగా గురువారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మల్లక్కగారిపల్లె గ్రామానికి సమీపాన వెలసిన కూటాలమ్మకు గ్రామ ప్రజలు అందరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేసి బోనాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల వెంట మంగళ వాయిద్యాలతో అమ్మవారి వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

మసీదుల వద్ద పారిశుద్ధ్యం చేపట్టాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పవిత్ర రంజాన్ మాసమును దృష్టిలో ఉంచుకుని కడప నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రముఖ మసీదు లు, పవిత్ర ప్రార్థన స్థలాల వద్ద ప్రతిష్ట మైన ఏర్పాట్లు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మాధవి కమిషనర్ను ఆదేశించారు. శాంతి భద్రతలపై దృష్టి సారించాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లకు సూచించారు. మార్చి నెల 2 వ తేది నుంచి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసమును దృష్టిలో ఉంచుకుని ముస్లిం సోదరుల భద్రత, సౌకర్యాలు, మనోభా వాలను దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరాలలో జరిగిన అనుభవాలు/ ఘటనలు ఆధారంగా ఈ సంవత్సరం రంజాన్ మాసములో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా కడప నియోజకవర్గ పరిధిలోని ప్రముఖమైన మసీదులు అన్నింటి వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

అడవిపల్లి శైవ క్షేత్రములో ఉచిత వైద్య శిబిరం

డా. చంద్రశేఖర్ నాయక్

విశాలాంధ్ర-పీలేరు: తలుపుల పంచాయతీ అడవిపల్లి సమీపంలో వెలసిన శ్రీ మద్గుండాల మల్లేశ్వరస్వామివారి సన్నిధిలో మహాశివరాత్రుల పర్వదిన సందర్భంగా ఉచిత వైద్యశిభిరము నిర్వహించారు. గురువారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపుల ప్రధాన వైద్యాధికారుల ఆదేశాల మేరకు విచ్చేయు భక్తులకు ఉచిత వైద్య శిబిరంలో భక్తులకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రత గూర్చి వాటి ఆవశ్యకతను గూర్చి వివరించి, వడదెబ్బకు లోనుకాకుండా నీడ పాటున వుంటూ అధిక నీరు తీసుకోవాలని వివరిస్తూ ఓఆర్ యస్.పాకెట్స్, పంపిణీ చేశారు. తేలికపాటి చిరువ్యాధులైన తల, వళ్ళు, జలుబుతో బాధపడ్తున్న 128 మందికి సూచన సలహాలతో పాటు మందులు పంపిణీ చేయడమైనది. కార్యక్రమంలో హెచ్ఇ, కొండయ్య, శ్రీనివాసులు, ఏయన్యం ఫామున్నిసా, నాగవేణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. రాత్రి 12 గంటలకు లింగాదోవ అభిషేకాలకు అభిషేకాలను నిర్వహించడం జరిగినదని అన్నారు. అంతేకాకుండా చక్ర వాండ్లపల్లి గ్రామ నివాసులైన వెంకటరమణ, విజయ్, అనేవారు నూతనంగా ఏడు మంది అక్కదేవతల విగ్రహాలను నూతనంగా చేయించి ఆ విగ్రహాలను ఊరేగింపు ద్వారా చక్రవా వాండ్ల పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రతిష్ట మన చేయడం జరిగినదని అన్నారు. అదేవిధంగా ఇతర గ్రామాల నుండి భక్తులు, ప్రజలు ఆలయ నికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగినదని అన్నారు. అంతేకాకుండా ఈ మహా శివరాత్రి పండుగ వేడుకలలో కే బర్నేపల్లి గ్రామం దగ్గర ఉన్న పూలకొండ లో శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు వెళ్లడం జరిగినదని అన్నారు, అంతేకాకుండా శివరాత్రి పండుగలో పాల్గొన్న ఆలయ పరివారలకు ఇతరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

ఝరి మహోత్సవాలకు తరలివెళ్లిన దేవర ఎద్దు నాణ్యాలు

విశాలాంధ్ర-రాయిచోటి: బహుద సత్యవతి నది సంగమం ఝరి మహోత్సవం మహాశివరాత్రి మరసటి రోజు వివిధ ప్రాంతాల నుండి దేవర ఎద్దు నాణ్యాలు ఝరి మహోత్సవానికి భక్తులతో తరలి వెళ్లడం జరుగుతుంది. ఇందులో భాగంగా సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామం దొడ్డి చేనువడ్డిపల్లి, దొడ్డి సిద్దయ్యగారిపల్లి చెందిన దేవర ఎద్దు నాణ్యాలను భక్తులు కోలాహలంగా పిల్లన గ్రోవులు కోలాటాల నడుమ ఉత్సాహంగా తీసుకెళ్లారు. అనంతరం దేవర నాణ్యాలను నదీ సంఘంలో ముంచి పూజలు నిర్వహించడం ప్రతి ఏడాది వస్తున్న ఆనవాయితీ. అన్నమయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దేవర ఎద్దు, నాణ్యాలు ఊరేగింపుగా తీసుకొచ్చి జెర్రీ సంఘంలో ముంచి స్నానాల ఆచరించడం జరుగుతూ ఉంటుంది. రాయలసీమలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు జరిలో జరిగే ఉత్సవాలలో పాల్గొని పూజలు నిర్వహించి స్నానాలు ఆచరించడం జరుగుతోంది ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులకు దాతలు దారి పొడవునా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం విశేషం.

గంగమ్మ ఆలయానికి మానవతా ఆధ్వర్యంలో చెత్త బుట్టలు వితరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి మార్చి 1, 2వ తారీకులో జరగబోవు జాతర కొరకు ఆలయానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10 డస్ట్ బిన్స్ కార్యనిర్వాహణ అధికారి శ్రీనువాసులుకు అందజేసినారు. ప్రతి యేటా జాతర సమయంలో డస్ట్ బిన్స్ మానవతా ద్వారా ఇస్తున్నాము. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం, కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్, అధ్యక్షులు డాక్టర్ షఫీ నాయక్, కన్వీనర్ శివయ్య, జిల్లా డైరెక్టర్ చైతన్య రెడ్డి, రక్తదాత పక్కిరయ్య, కోశాధికారి రవి శంకర్,సభ్యులు వేల్పుల రవి, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసులు, సిబ్బంది మార్కొండేయ పాల్గొన్నారు.

..నవోదయం 2.0 ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి) జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో ఎక్కువగా నాటుసారా తయారీ జరిగే అవకాశాలు ఉన్నాయని.. ప్రస్తుతం మనకున్న నిఘా, ఎన్ఫోర్స్ మెంట్ టీములు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, జడ్పి సిఈఓ ఓబులమ్మ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, డిఐ పిఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పీడీ శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం...

(మొదటి పేజీ తరువాయి) తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, మైనార్టీ నాయకుడు కరీం, చుండు సుధీర్, జగదాభి పాండురాజు, కోనంకి మల్లికార్జున, పతకమూరి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ నాయకులు దాసరి కళాధర్, రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ షేక్ సిద్దిక్, సంబారు రాజశేఖర్ నాయుడు నాయుడు,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

..అరెస్ట్ అక్రమం

(మొదటి పేజీ తరువాయి) ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ వద్ద వెళ్లి పోసాని కృష్ణమురళిని కలవాలని రైల్వేకోడూరు పోలీసు సబ్ డివిజన్ అర్బన్ సిఐ కె హేమసుందర్ రావును, రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లును అనుమతి ఇవ్వాలని కోరగా వారు నిరాకరించడంతో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.అనంతరం పోలీస్ స్టేషన్ వద్దే పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎన్ఎస్ 111 సెక్షన్ ఇలాంటి కేసులకు వర్తించదని హైకోర్టు పలుమార్లు చెప్పినప్పటికీ బెయిల్ రాకూడదని దురుద్దేశంతో 111 సెక్షన్ కింద కేసులు పెడుతున్నారని విమర్శించారు.బెయిలు రాకుండా నెలల తరబడి అక్రమంగా జైల్లో ఉండే విధంగా చంద్రబాబు తప్పుడు సాంప్రదాయాన్ని తీసుకువచ్చారని విమర్శించారు.ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు ఎల్లకాలం కొనసాగవన్నారు.ప్రశ్నించే గొంతులను నొక్కాలన్నదే కూటమి ప్రభుత్వం ఉద్దేశం అన్నారు.ప్రజల రక్షణకు కాక రాజకీయ కక్షలకు పోలీసులను వాడుకుంటున్నారన్నారు. చట్టాలను,న్యాయ వ్యవస్థలను సిఎం అపహాస్యం చేస్తున్నారన్నారు.పోసాని ఆరోగ్యానికి ఎమైనా జరిగితే ప్రభుత్వం, పోలీసులే భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, ముద్దలూరు సుబ్బరామరాజు,తళ్లం భరత్ కుమార్ రెడ్డి, పాలెంకోట రత్నమ్మ, దాడిశెట్టి సిద్ధా, బందారు మల్లిఖర్జున,నూక జయపాల్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నాయని హరికృష్ణారెడ్డి,కస్తూరి రామకృష్ణ,దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు,మల్లెం ఈశ్వరయ్య,డివి రమణ, దామర్ల శిద్దయ్య,గణేష్, గౌతంరెడ్డి,ఇసుకపాటి లక్ష్మీనారాయణమ్మ, కరీముల్లా,ఫారూఖ్,గల్లా శ్రీనివాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగామాడి కోనయ్య స్వామి మహోత్సవాలు

విశాలాంధ్ర -అట్లూరు: బద్వేలు మండలంలోని చింతలచెరువు గ్రామంలో వెలసి ఉన్న మాడికోనయ్య స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవం ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఆలయం దాదాపు 150 సంవత్సరాల చరిత్ర కలిగి చాలా ప్రసిద్ది చెందింద అని స్థానిక ప్రజలు చెబుతుంటారు. శివరాత్రి రోజు స్వామి ఆలయంలో హోమాభిషేకలతో మొదలై శివరాత్రి ముగిసిన రోజు అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంత్రం ప్రత్యేక పూజలతో మాడి కోనయ్య స్వామి మహోత్సవాలు అంగరంగ వైభవంగా చింతల చెరువు గ్రామస్తులతోపాటు చుట్టు పక్కన ఊర్ల నుంచి వచ్చిన ప్రజలు వాళ్ళ మొక్కులు తీర్చుకొని. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు.శివరాత్రి మరుసటి రోజు ఈ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని అంబవరం కుటుంబ సభ్యులు కీ.శే. అంబవరం శివారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 28 సంవత్సరాల క్రితమే ఊర్లో వాళ్ళ సహకారంతో స్వామి వారి వద్ద అన్నదాన కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు .ఈ అన్నదానానికి చుట్టు పక్కల ఉన్నటువంటి ఊర్ల నుండి దాదాపుగా ఐదు నుండి ఎనిమిది వేల పైగా ప్రజలు వస్తున్నట్లు . అంతేకాకుండా వేరే రాష్ట్రాలను కూడా స్వామివారి భక్తులు ఆలయంలోని స్వామి ని దర్శించుకొని స్వామివారి చెంత తీర్థప్రసాదాలను స్వీకరిస్తారని ఎంతమంది ప్రజలు వచ్చిన స్వామివారి వద్ద ప్రసాదం తరిగిన దాఖలాలు లేవని స్థానిక పూజారి వివరించారు .శివరాత్రి రోజు స్వామి వారి చెంత ప్రజలు జాగారం ఉంటారని. పిల్లలు, పెద్దల చేత సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు . ఈ సంవత్సరం వీటితో పాటు టేకూరి వారిచే డి.హరికృష్ణ కోలాట బృందంతో కోలాటంను ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబ వరం ప్రతాపరెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పెద్ద పోల్ రెడ్డి ,నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,జెడ్పిటిసి చిన్న పోల్ రెడ్డి, సర్పంచ్ రామ సుబ్బారెడ్డి, ఆరేళ్ల వేణు,హ్యూమన్ రైట్స్ కోనయ్య, తోపాటు గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున చుట్టుపక్కల ప్రజలు పాల్గొన్నారు.

పెన్నా నదిలో గల్లంతైన విద్యార్థి మృతి

విశాలాంధ్ర– సిద్దవటం : జ్యోతి గ్రామం పెన్నా నదిలో బుధవారం సాయంత్రం పెన్నా నదిలో గల్లంతైన వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే శివరాత్రి పండుగ సందర్భంగా కడప రవీంద్ర నగర్ లో నివాసమున్న ఎస్ షరీఫ్ (17) మరో ఇద్దరు, షేక్, సమీర్ షేక్, అహ్మద్ బుధవారం నిత్య పూజ కోనకు వెళ్లి, అనంతరం జ్యోతి సిద్దేశ్వర శివాలయాన్ని దర్శించుకుని సిద్దవటం మీదుగా కడపకు వెళ్లకుండా కడపకు జ్యోతి పెన్నా నది లో నుండి మాచుపల్లి మీదుగా కడపకు వెళ్లడానికి పోతుండగా పెన్నా నదిలో ప్రమాదవశాత్తు బుధవారం మధ్యాహ్నం 2:30 కు ఎస్ షరీఫ్ అనే విద్యార్థి గల్లంతయ్యాడు స్థానికులు కొంతమంది సిద్దవటం మండల తాసిల్దార్ మాధవి లత దృష్టికి తీసుకెళ్లారు పెన్నా నదిలో గల్లంతయిన వ్యక్తి ఆచూకీ కోసం అగ్నిమాపక సిబ్బంది బుధవారం సాయంత్రం 6 గంటల వరకు పెన్నా పరివాహ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాలేదు గురువారం ఉదయం జ్యోతి సమీపాన పెన్నా నదిలో ఆచూకీ లభ్యం కావడంతో శవ పంచనామా నిమిత్తం రిమ్స్ చెల్లించారు. ఈ విషయమై స్థానిక పోలీసులను వివరణ కోరగా జరిగిన ఘటనపై విచారిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది అన్వర్ భాష, పి రాజా నాయక్, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్ళీ ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి) కుటుంబీకులు కూడా కడప నియోజకవర్గ టికెట్ ఆశించి రానందున పార్టీ మాకు తగిన గుర్తింపు ఇస్తుందన్న ఆశాభావంతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన ప్రవీణ్ కుమార్ టిక్కెట్టు రానందున కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాకు తగిన గుర్తింపు ఇస్తుందంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. కడప నగరానికి చెందిన గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, లాంటి నాయకులు పార్టీలో ఎంతో కాలం పని చేశామని కూటమి ప్రభుత్వంలో మాకు తగిన గుర్తింపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నగరానికి చెందిన అమీర్ బాబు గతంలో నియోజకవర్గ ఇన్చార్జిగా ఉంటూ టిక్కెట్ ఆశించారని రానందున మైనారిటీ కోటా కింద చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ ఇస్తారంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రొద్దుటూరు కు చెందిన మైనారిటీ నాయకుడు ముక్తియార్ నామినేటెడ్ ఏదో ఒక పదవి వస్తుందన్న చేస్తున్నారు. అలాగే కడప నగరానికి చెందిన మాజీ నగర అధ్యక్షులు సానుపురెడ్డి శివ కొండారెడ్డి, సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి, బద్వేల్ ప్రాంతానికి చెందిన చెరుకూరి రవి, కమలాపురం నుండి డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి లు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు గత వైసిపి ప్రభుత్వంలో విసిగిపోయిన తెలుగు తమ్ముళ్లు మా పార్టీ అధికారంలోకి వస్తుందని మాకు మంచి పదవులు వస్తాయని ఆశతో ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఐదు సంవత్సరాల లో జండా పట్టుకునేందుకే భయపడుతున్న పచ్చ తమ్ముళ్లు చిన్న చౌక్ లాంటి ప్రాంతాలలో డివిజన్ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలనుకుంటే సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లు సమావేశాలకు ఎవరు వెళుతున్నారు అన్న సమాచారాన్ని వైసీపీ నాయకులకు అందిస్తున్నారు అన్న భయంతో సమావేశానికి స్థానికులు హాజరయ్యే వారు కాదు అయినప్పటికీ . డివిజన్ స్థాయి మీటింగులు ఏర్పాటు చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పై నిర్బంధాలు చేస్తున్న పార్టీ ఆదేశాల మేరకు సమావేశాలు నిర్వహిస్తూ ఉండేవారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కి బూత్ లెవెల్లో మా బూతులో తెలుగుదేశం పార్టీకి ఎక్కువ ఓట్లు నమోదయ్యేలా చేశామంటూ పార్టీ అధిష్టానం మా కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మాకు తగిన గుర్తింపు లభిస్తుందని కొంతమంది తమ్ముళ్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు మూడో దఫా కోసం ఊరిస్తున్నాయి. కడప జిల్లాలో ఇప్పటివరకు కొన్ని డైరెక్టర్ పదవులు కొన్ని చైర్మన్ పదవులు దక్కాయి. నియోజకవర్గం లోని టీడీపీ ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. నామినేటెడ్ పదవుల కోసం జనసేన బిజెపి పార్టీ నాయకులు కూడా ఆశాభావంతో ఉన్నారు.

నిత్యపూజ కోణలో గర్భిణీకి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర- సిద్దవటం : మండలంలోని నిత్య పూజ కోన పంచలింగాల గుడి వద్ద బుధవారం రాత్రి ఓ గర్భిణీ మహిళకు పురిటి నొప్పులు రావడంతో స్థానిక వైద్య శిబిరానికి శివ భక్తులు తరలించారు. ఈ సందర్భంగా మహిళ వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మీ మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతానికి చెందిన మహిళ మహాశివరాత్రి సందర్భంగా నిత్యపూజ కొనకు వచ్చి స్వామి వారి దర్శన అనంతరం కాలినడకన నడుచుకుంటూ వస్తూ ఉండగా గర్భిణీ శ్రీ మహిళకు నొప్పులు రావడంతో కొంతమంది వైద్య శిబిరానికి మహిళను తీసుకొని వచ్చారని వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం బుధవారం రాత్రి 12 గంటలకు 108 వాహనంలో సిద్దవటం ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని అన్నారు.

చదువుతో పాటు నైతిక విలువలు తప్పనిసరి

విశాలాంధ్ర -రాజంపేట: విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు తప్పనిసరి అని ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బయ్య తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలోని భువనగిరి పల్లి ఆర్బీ వద్ద ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో ఏటీఎం రమణయ్య ఆధ్వర్యంలో ఫ్యామిలీ బ్లూమ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటినుండే మంచి నడవడికలు నేర్చుకోవాలి అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల ప్రేమగా వ్యవహరించాల న్నారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాత పూజ చేసి ఆశీస్సులు పొందారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీధి బాలలపై పౌర సమాజం స్పందించాలి

విశాలాంధ్ర-పులివెందుల: వీధి బాలలపై పౌర సమాజం స్పందించాల్సిన అవసరం ఉంది. భారతదేశం వీధిబాలలతో సతమతమవుతోంది. ప్రతి ఏటా వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది కానీ తగ్గినట్లు ఎక్కడ ఆనవాళ్లు కనిపించలేదు. ఏటా జనవరిలో వీధి బాలల దినోత్సవం జరుపుకుంటున్నా మార్పు కనిపించలేదు. రోడ్లపై బతుకులు వెళ్లదీస్తున్న పిల్లల గురించి సహాయ సహకారాలు అందించేందుకు విద్య, వైద్య, పోలీసు, రెవెన్యూ, సాంఘీక సంక్షేమం, శిశు అభివృద్ధి వంటి వివిధ శాఖల సేవల వినియోగం అత్యంత కీలకమైంది. వీధి బాలల సంఖ్య అధికంగా ఉన్న చోట్ల వెంటనే అంగన్ వాడీ కేంద్రాల వంటివి ప్రారంభించాల్సి ఉంటుందన్నారు.

అన్నదానం మహా పుణ్య కార్యం

- మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర–రాయచోటి: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా పుణ్య కార్యమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం దేవగుడిపల్లెలో శ్రీశ్రీశ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవగుడిపల్లెలో తిరుణాల మహోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సాంప్రదాయబద్ధంగా గోపూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అత్యంత ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు.

వైవియూలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

విశాలాంధ్ర–కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యాలయ కళాశాల వార్షికోత్సవం, వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కళాశాల అంతర విభాగ క్రీడా పోటీలు గురువారం నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి, క్రీడా బోర్డు కార్యదర్శి, వ్యాయామ విద్యా, క్రీడ శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె.రామ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య రఘునాథరెడ్డి క్రీడాకారులను పరిచయం చేస్తున్నారు. ఉత్సాహపూరితమైన వాతావరణంలో వైవియూ లోని అన్ని విభాగాల అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, స్కాలర్లు, విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమన్నారు. మొదటిరోజు జరిగిన క్రీడలలో విద్యార్థుల క్రికెట్ విభాగంలో లైఫ్ సైన్సెస్–1, లైఫ్ సైన్సెస్–2 తలపడగా లైఫ్ సైన్సెస్–2 విజయం సాధించింది. అనంతరం హ్యుమానిటీస్, ఇంటిగ్రేటెడ్ జట్లు తలపడగా ఇంటిగ్రేటెడ్ జట్టు విజయం సాధించింది. పరిశోధక విద్యార్థుల విభాగంలో సైన్స్ స్కాలర్స్ జట్టు మొదటి స్థానంలో, లెజెండ్ స్కాలర్స్ జట్టు రెండవ స్థానంలో నిలిచాయి. విజేతలకు ప్రధానాచార్యులు ఎస్. రఘునాథ్ రెడ్డి వ్యాయామవిద్యా మరియు క్రీడా శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె. రామ సుబ్బారెడ్డి అభినందించారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త



విశాలాంధ్ర –(బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీలో రైతు పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అంకయ్య, విజయ భాస్కర్ రెడ్డి ఊటుకూరు పరిశోధన స్థానం నుండి రాగులు పంటకు సంబంధించిన పిపిఆర్ 1096 రకాల చిరు సంచుల విత్తనాలను పంచిపెడం జరిగినది. రెండు రకాల ప్లాట్లను గురువారం ఉదయం ఊటుకూరు పరిశోధన స్థానం వ్యవసాయ శాస్త్రవేత్త పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా డ్రం సీడర్ సహాయంతో విత్తిన వరి పంటను పరిశీలించి రైతులకు పొటాష్, జింక్ ఎరువుల వాడకం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్ రైతులు పాల్గొన్నారు.

పొదుపుతో ఆర్థిక సాధికారత:జేసీ

విశాలాంధ్ర–రాయచోటి: ప్రతి ఒక్కరూ పొదుపును అల వాటు చేసుకుని ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బిఐ వారి ఆర్థిక పొదుపు వారోత్సవాలు 2025 ప్రచార పోస్టర్లను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఒక్కొక్క అంశంతో ఫిబ్రవరి 24 నుంచి ప్రజల్లో అవగాహన కలిగే విధంగా ఆర్థిక వారోత్సవాలు నిర్వహిం చడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం అంశం ఆర్థిక అక్షరాస్యత–మహిళల శ్రేయస్సు సమాజంలో మహిళల బహుముఖ పాత్రను పరిగణనలోకి తీసుకుని వారికి ఆర్థిక అక్షరాస్యతకు ప్రాధాన్యత ఇవ్వడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. ఈ క్రమంలో రిస్క్ డైవర్సిఫికేషన్, బాధ్యతాయుతమైన రుణాలు తీసుకోవడం, మంచి క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడం, గృహ బడ్జెట్ వంటి అంశాలు, గృహిణులు, శ్రామిక మహిళలు, మహిళా వ్యవస్థాపకులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కల్పిస్తారన్నారు. అలాగే డబ్బులను అనవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, అవసరానికి మాత్రమే ఖర్చు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో అవగాహన కల్పించడంతోపాటు పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. వీటన్నిటిపై ప్రజలు, ముఖ్యంగా మహిళలు అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని కలెక్టరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన రావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, సహాయ మేనేజర్ వన్నూరు భాష తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలు వద్దు బతికి సాధిద్దాం

టిఎన్ఎస్ఎఫ్ రూపొందించిన పోస్టర్ల ఆవిష్కరణలో జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : విద్యార్థులు ఆత్మహత్యలు మాని బతికి సాధించాలని, ఉన్నత లక్ష్యాలతో బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. "ఆత్మహత్యలు వద్దు – బ్రతికి సాధిద్దాం" అని కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ రూపొందించిన పోస్టర్లను గురువారం జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కలెక్టరేట్లోని తమ చాంబర్లో ఆవిష్కరించారు. ప్రస్తుతం విద్యార్థులను చైతన్య పరుస్తూ మంచి అవగాహన కార్యక్ర మాన్ని రూపొందించిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు అనవసరమైన భయాందోళనలు, అవమానాలు, చదువు ఒత్తిడి వీటితో ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, మంచిగా చదువుకొని వివిధ రంగాలలో నిష్ణాతులుగా తయారై ఉజ్వల భవిష్యత్తును పొంది తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక స్థితి, శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్రమైన ఒత్తిడికి గురవుతూ తల్లిదండ్రుల ప్రేమ అనురాగాలను పక్కనపెట్టి ఇతరత్రా కారణాలతో జరుగుతున్న ఆత్మహత్య సంఘటనలు తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇష్టంగా చదవండి "ఆత్మహత్యలు వద్దు – బ్రతికి సాధిద్దాం" అనే అంశంపై విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలనే ఉద్దేశంతో కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ బృందం సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ విజ్ఞప్తి చేస్తుందన్నారు. పోస్టర్ల ఆవిష్కరించిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి హమీద్, కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, బిల్లా నవీన్, రఘు, లక్ష్మణ్, ఫక్రుద్దీన్, జాకీర్ పాల్గొన్నారు.

అబార్షన్‌పై అవగాహన

విశాలాంధ్ర–కడప : కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలోని డి.ఎం. అండ్ హెచ్.ఓ. చాంబర్ నందు డిస్ట్రిక్ లెవెల్ కాంప్రెహెన్సివ్ అబార్షన్ కేర్ కమిటీ సమావేశము జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు గారి అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో జనవరి–2025 నెలలో జరిగిన అబార్షన్ గురించి ప్రతి డివిజన్ నందు డిప్యూటీ డి.ఎం.అండ్. హెచ్.ఓ. లు మరియు గైనకాలజిస్టుల ద్వారా ఆడిట్ నిర్వహించి అనుమానిత అబార్షన్స్ పై సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు తాళ్ల ప్రొద్దుటూరు, తొండూరు, చిలమకూరు, కాజీపేట మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లైన గాంధీనగర్, కన్నెలూరుకు సంబంధించిన వైద్యాధికారులు, సూపర్వైజర్స్, ఏ.ఎన్.ఎమ్స్ మరియు ఆశాల ద్వారా సెకండ్ ట్రైమ్ స్టర్ లో జరిగిన అబార్షన్స్ గురించి ఎందుకు అబార్షన్ జరిగినది, ఎక్కడ అబార్షన్ జరిగినది అనే విషయంపై రివ్యూ చేయడం జరిగినది మరియు గర్భవతి కాలము నుండి డెలివరీ అయ్యే వరకు ప్రతి గర్భవతికి వైద్య సేవలందించి, పోషకాహారము గురించి, ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యత గురించి మరియు పిసిపిఎన్ డిటి ఆక్ట్ గురించి తెలియజేయవలెననియు మరియు ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవము జరుగులాగున అవగాహన కార్యక్రమములు నిర్వహించవలెనని, ప్రతినెల అబార్షన్లపై రివ్యూ ఉంటుంది కాబట్టి డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. లు స్కానింగ్ ఎక్కడ చేయించుకున్నారు ఏ ఆసుపత్రి నందు అబార్షన్ జరిగినది అనేది కచ్చితంగా అడిగి తెలుసుకోవాలని డాక్టర్ కె. నాగరాజు డి.ఎం.అండ్ హెచ్.ఓ చెప్పారు. ఈ సమావేశమునకు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, డాక్టర్ లిల్లీ సునీత జి.జి.హెచ్ కడప, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ బి.జ్యోతి, డాక్టర్ దేవిడ్ చక్రవర్తి రేడియాలజిస్ట్ మరియు డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్.ఓ లు డాక్టర్ మల్లేష్, డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఖాజా మొహిద్దీన్, ప్రోగ్రాం ఆఫీసర్స్, డెమో సిబ్బంది, డి.పి.హెచ్.ఎన్.ఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎమ్స్ మరియు ఆశాలు హాజరైనారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల తెప్పోత్సవం

విశాలాంధ్ర– సుండుపల్లె: మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీ చింతలయ్యగారిపల్లిలో వెలసి ఉన్న శివాలయంలో మహాశివరాత్రి పర్వ దినం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించి గురువారం అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలోని కోనేరులో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో శివపార్వతులకు ఎంతో ఇష్టమైన తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేల సంఖ్యలో హాజరై శివపార్వతులను దర్శించుకుని మొక్కులు తెచ్చుకుంటూరు.

తప్పు చేసిన వారిని క్షమించే ప్రసక్తే ఉండదు

కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో తప్పు చేసిన వారిని క్షమించే ప్రసక్తే లేదని కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ అసిస్టెంట్ పై సర్వీస్ మేటర్స్‌లో నగదు డిమాండ్ చేయటంపై ప్రాథమిక విచారణలో నిజమని తేలిన నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కడప నగరపాలక సంస్థలో ఎటువంటి అవినీతి కార్యకలాపాలకు తావులేదని, ఇలాంటి ఘటనలకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా నగర ప్రజలు లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎవరైనా అవినీతి లేదా ఇతర ఇబ్బందులను ఎదుర్కొంటే, ప్రతిరోజు ఆఫీస్ సమయంలో సంప్రదించే వేళల్లో స్వయంగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే తగిన చర్యలు తీసుకొని, సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.